**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 26.10.2018**

**సిపిఐ నేత కామ్రేడ్ వంక సత్యనారాయణ మృతికి సంతాపం**

స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ శాసన సభ్యులు, సిపిఐ సీనియర్ నేత కామ్రేడ్ వంక సత్యనారాయణ (95) నిన్న పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో మృతి చెందారు. ఆయన మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటిస్తున్నది. కామ్రేడ్ వంక సత్యనారాయణ విద్యార్థి దశనుండీ స్వాతంత్ర్యోద్యమంలోనూ, కమ్యూనిస్టు ఉ ద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు. సిపిఐ తరపున మూడు సార్లు శాసన సభా సభ్యునిగా ఎన్నికైనారు. సిపిఐ జాతీయ సమితి సభ్యునిగా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యునిగా, ప్రజాసంఘాల్లో పలు బాధ్యతలు నిర్వహించారు. కార్మిక, వ్యసాయ కార్మిక, రైతాంగ సమస్యలపై పలు ఉద్యమాలు నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో భూ పంపకం, పరిశ్రమలు, కళాశాలల స్థాపన కోసం కృషి చేశారు. తుది శ్వాస వరకూ సిపిఐ సభ్యునిగా ఉన్నారు. ఆయన మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి